# 4

# క్రొత్త నిబంధనలో స్త్రీలు

సిలువ తరువాత, బాల్య దశలోని సంఘమందు ఘనత వహించిన స్త్రీలను మనం కనుగొంటాం. నూతన యుగం - క్రైస్తవ యుగం క్రీస్తు మరణంతో ప్రవేశపెట్టబడి (హెబ్రీయులకు 9:16, 17) - ప్రాణములేని యేసు దేహానికి గౌరవం చూపుతూ, ఆయనను వెంబడించిన, ఆయనకు అతి చేరువైన పురుష శిష్య బృందం భయముచేత దాగుకొనియుండగా, స్త్రీలు తాము చేయ గలిగిందంతా చేయబూనారు.

> అప్పుడు గలిలయనుండి ఆయనతో కూడ వచ్చిన స్త్రీలు వెంట వెళ్లి ఆ సమాధిని, ఆయన దేహము ఏలాగుంచబడెనో చూచి తిరిగి వెళ్లి, సుగంధ ద్రవ్యములను పరిమళ తైలములను సిద్ధపరచి, ఆజ్ఞచొప్పున విశ్రాంతిదినమున తీరికగా ఉండిరి.
> ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధియొద్దకు వచ్చి (లూకా 23:55–24:1).

## స్త్రీలు, పునరుత్థానము

యూదా మత నాయకుల ఉగ్రత యేసును వెంబడించిన స్త్రీలను భయపెట్టలేదు. సిలువపై వేదనతో యేసు క్రుంగిపోయిన సంగతిని, తన శరీరంలోనుండి తన ప్రాణము జారిపోయిన సంగతిని వారు కన్నులారా చూచారు (మత్తయి 27:55, 56; మార్కు 15:40, 41). వారు, ఆయన శిష్యులలో పురుషులు కారు, అరిమతయియ యోసేపును, నీకొదేమును సిద్ధపరచి ఆయన దేహాన్ని సమాధి చేసిన సంగతిని వారు గమనించారు (లూకా 23:55). వారు యెరూషలేమునకు తిరిగి వచ్చి ఆయన దేహం కొరకు సుగంధ ద్రవ్యాలను సిద్ధపరచారు (లూకా 23:56).

ఆదివారం ఉదయము పెందలకడనే, పురుషులు యింకా పడకలమీద ఉండగనే, యేసు దేహానికి పూయాలని తాము ప్రేమతో సిద్ధపరచిన సుగంధ ద్రవ్యాలను సమాధి యొద్దకు తీసికొని పోతున్నారు (మత్తయి 28:1). సమాధికి కావలి కాస్తున్న రాణువవారిని వారు ఎదుర్కోవలసి వస్తుందని తలంచియుండవచ్చు, అయితే ఏమి జరుగుతుందో ఎరుగనివారై, వారు సమాధి దరిదాపులోనికి చేరుకున్నారు. వారికి వింతగొల్పునట్టుగా, సైనికులు అక్కడ లేరు; సమాధిపైనున్న రాయి పొర్లించబడింది, సమాధి ఖాళీగా ఉండిపోయింది (లూకా 24:1–3).

యేసు పునరుత్థానుడైన తరువాత మొదటిగా కన్పించింది పురుషులకు కాదు, గతంలో పాపాత్మురాలైన స్త్రీ అయ్యుండిన మగ్దలేనే మరియకు (యోహాను 20:11–18). పునరుత్థాన సందేశాన్ని తొలిగా ప్రకటించినవారు స్త్రీలే (లూకా 24:9). ఏదియెలాగున్నా, గుర్తించవలసింది ఏమంటే, ఆ సందేశంతో వారు తొలిగా బహిరంగానికి

అందరికి తెలిసేలా వెళ్లింది వారు కాదు. ఆ పదకొండుమంది ఎక్కడ దాగియున్నారో వీరు ఎరిగినట్టున్నారు, గుంపులోనుండి దూరంగా, సమాజ కూడికకు వేరై రహస్యంగా ఉన్నవారికి, యేసు పురుత్థానాన్ని గూర్చి తెలిపారు. పునరుత్థాన సందేశాన్ని బహిరంగంగా పెంతెకొస్తు దినాన ప్రకటించింది పేతురే (అపొస్తలుల కార్యములు 2:29–32; లూకా 24:44–47 చూడు). అయితే, ఈ మహా గొప్ప సంభవాన్ని గూర్చి ప్రకటించే దీవెన మొదటిగా స్త్రీలకివ్వబడింది. భూనివాస కాలపు ఆయన పరిచర్యలో యిష్టపూర్వకంగాను, ప్రేమపూర్వకంగాను వారు ప్రభువును సేవించారు.

ప్రభువైన యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థాన సువార్త ప్రకటించినది పురుషుల పని ద్వారానే గాని, స్త్రీల ద్వారా కాదనే విచారణను మనం వెంటాడదాం. ఈ విచారణ వాక్య బయల్పాటు, ప్రకటించుట, భద్రపరచుట అనే మార్గాన్ని వెంటాడింది. క్రొత్త నిబంధన స్త్రీల మాటలు కలిగియున్నది, కాని బహిరంగ కూడికలో స్త్రీలు ప్రకటించినట్టు ఒక్క మాటా లేదు సరిగదా, వారిచేత వ్రాయబడిన లేఖనమేదీ లేదు. తన అపొస్తలులుగా ఉండుటకు ప్రభువైన యేసు పురుషులనే ఏర్పరచుకొన్నారు. వారు ఆయన ప్రతినిధులైయున్నారు. వారును, మిగిలిన దైవప్రేరేపితులైన పురుషులును క్రొత్త నిబంధనను దాఖలు చేశారు. ఆ రచనలలో ఉన్న సత్యాలు సంఘ నిర్మాణానికి పునాదులైయున్నాయి (ఎఫెసీయులకు 2:20). క్రీస్తు మరణం ద్వారా సాధ్యమైన రక్షణ సందేశాన్ని బహిరంగంగా ప్రకటించడానికిని, సువార్త వ్యాపకానికిని పురుషులే ఉపయోగింపబడ్డారు. స్త్రీలు ఉపదేశించలేదని చెప్పడం దీని ఉద్దేశం కాదు గాని, రికార్డు చేయబడిన సందేశంనుండి వాక్యము యొక్క బహిరంగ ప్రకటనవరకు యావత్తు పురుషులచే చేయబడిందని తీర్మానించాలి.

పాత నిబంధనలోవలె, క్రొత్త నిబంధనలోని అనేక సందర్భాలలో సంఘ జనుల పరిమాణపు సంఖ్య యొక్క అంచనా పురుషుల సంఖ్యలోనే చెప్పబడింది (మత్తయి 14:21; 15:38; అపొస్తలుల కార్యములు 4:4). భోజన పంపిణీ జరిగించనవసరం ఏర్పడినప్పుడు, పురుషులకే బాధ్యత అప్పగించబడింది (అపొస్తలుల కార్యములు 6:3). అన్యజనులకు సువార్త ద్వారము కొర్నేలి అనే పురుషుని ద్వారానే తెరువబడింది (అపొస్తలుల కార్యములు 10; 11). అంతియొకయ సంఘంలోని ప్రవక్తలు, ఉపదేశకులు కూడ పురుషులే. వారి ద్వారా పౌలు, బర్నబా అనువారు మిషన్ ఫీల్డ్‌లోనికి పంపబడాలని ఆత్మ వారికి బయలుపరచాడు (అపొస్తలుల కార్యములు 13:1, 2).

## స్త్రీలు, సంఘము యొక్క పని

సంఘం యొక్క పనిలోనుండి స్త్రీలు వెలుపల ఉంచబడలేదు. దొర్కా ప్రభువు యొక్క గొప్ప సేవకురాలు. కుట్టులో తనకున్న నైపుణ్యాన్ని విధవరాండ్రకు వస్త్రాలు కుట్టి యివ్వడంలో వినియోగించింది (అపొస్తలుల కార్యములు 9:39). మార్కు తల్లియైన మరియ తన యింటిని ప్రార్థనా స్థలంగా యిచ్చింది (అపొస్తలుల కార్యములు 12:12). ప్రార్థనల్లో ఎవరు పాల్గొన్నారు ప్రార్థనా కూడికలు ఎలా జరిగాయో వివరాలు యివ్వబడ

లేదు. పౌలును తన జతపనివారును ఫిలిప్పీ పట్టణంలో ఉన్నప్పుడు, సువార్తకు లోబడిన లూదియ అను ఒక వర్తకము చేయు స్త్రీ ఆతిథ్యపు స్వభావము కలిగి వారిని తన యింట చేర్చుకున్నది (అపొస్తలుల కార్యములు 16:15). సంఘ కూడిక కొరకు తన యింటిని కూడ ఉపయోగించియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 16:40).

## స్త్రీలు, యితరులకు ఉపదేశం చేయడం

ప్రిస్కిల్ల అను దైవభక్తిగల స్త్రీని ప్రత్యేకంగా చూడవచ్చు. ఆమెయు ఆమె భర్తయు డేరాలు కుట్టువారు (అపొస్తలుల కార్యములు 18:2, 3). వారు కలసి అపొల్లోకు “దేవుని మార్గమును మరి పూర్తిగా విశదపరచిరి” (అపొస్తలుల కార్యములు 18:24-26). ఏ మేరకు ప్రిస్కిల్ల యిందులో పని కలిగియుందో మనకు తెలియదు కాని, ఆమె తన భర్తతో ఈ పని చేసినట్టు చెప్పబడింది - అపొల్లోకు ఉపదేశించడం.

అపొస్తలుల కార్య గ్రంథంలోని యితర సంఘటనలను పరిశీలించడంవలన మనం దీన్ని తీర్మానించవచ్చు, లూకా సాధారణంగా మొదట భర్తను పేర్కొంటాడు - ఎవరిని తాను నొక్కి చెప్పాలనుకుంటాడో, ఎవరు బాగుగా ఎరుకైయుంటారో, లేక కార్యంలో ఎవరు ఎక్కువగా నిమగ్నమైయుంటారో వారిని పేర్కొంటాడు. ఈ క్రిందివాటిని గమనించు: (1) అపొస్తలుల్లో పేతురు పేరు మొదటిగా పేర్కొనబడుతుంది; ప్రాధాన్యతకు సంబంధించినంతమట్టుకు పేర్లు తగ్గుతూ వచ్చే క్రమంలో కన్పిస్తాయి (అపొస్తలుల కార్యములు 1:13). (2) ఆ సందర్భంలో పేతురు చర్యలు ప్రాధాన్యతను కూర్చుకున్న కారణాన అతని పేరు యోహానుకు ముందుగా అపొస్తలుల కార్యములు 3:1, 3, 4, 11 పేర్కొనబడింది. లూకా వర్ణనలో అతని పేరు ముందుగా ప్రస్తావించబడుతునే ఉంది (అపొస్తలుల కార్యములు 4:13; 5:29; 8:14). (3) అననీయ పేరు అతని భార్యయైన సప్పీరాకు ముందు పేర్కొనబడింది (అపొస్తలుల కార్యములు 5:1). (4) అపొస్తలుల కార్యములు 6:5లో ఎవని పరిచర్య లూకా చర్చలో దృష్టి నిలుపబడనున్నదో ఆ స్తెఫను పేరు మొదటను ఆ తరువాత ఫిలిప్పు పేరు చెప్పబడింది. విధవరాండ్రకు ఆహారం పంచే ఏడుగురిలో - స్తెఫను ముందు అటు తరువాత ఫిలిప్పు. (5) వారి సువార్త ప్రయాణం ఆరంభమైనప్పుడు, బర్నబా ప్రధానమైనవాడు; అపొస్తలుల కార్యములు 13:1, 2, 7ల్లో అతడు పౌలుకు ముందు పేర్కొనబడ్డాడు. తరువాత పౌలు ముఖ్య ప్రసంగి అయ్యాడు; అప్పటినుండి అతని పేరు తొలిగా ప్రస్తావించబడుతూ ఉండేది (అపొస్తలుల కార్యములు 13:42, 46, 50). లుస్త్రలోని ప్రజలు బర్నబాను ద్యుపతి అనే ముఖ్య దేవతయని తీర్మానించినప్పటినుంచి అతని పేరు పట్టికలో తొలిగా ప్రస్తావించబడింది (అపొస్తలుల కార్యములు 14:12, 14). అపొస్తలుల కార్యములు 15:2లో పౌలు పేరు మొదట ప్రస్తావించబడింది. తనతో బర్నబాను యెరూషలేముకు పంపాలని అక్కడ సహోదరులు తీర్మానించారు. అపొస్తలులు పెద్దలు ఏకంగా కూడినప్పుడు, పౌలుకంటె అక్కడ బహు ఎక్కువగా పరిచయమైనవాడై యుండుటచేత బర్నబా పేరు మొదటిగా ప్రస్తావించబడింది (అపొస్తలుల కార్యములు 15:12, 25). కాలం గడిచేకొద్దీ,

బర్నబాతో చేస్తున్న సువార్త పనిలో పౌలు ముఖ్య ప్రసంగిగా గుర్తింపబడ్డాడు. అపొస్తలుల కార్యములు 15:22, 35లో అతడు తొలిగా పేర్కొనబడ్డాడు. (6) పౌలు సీలకు ఎప్పుడును ముందుగానే ప్రస్తావించబడ్డాడు (అపొస్తలుల కార్యములు 16:19, 25, 29; 17:4, 10). (7) చిన్నవాడైన తిమోతికి సీల ఎల్లప్పుడును ముందుగానే ప్రస్తావించబడుతూ ఉండేవాడు (అపొస్తలుల కార్యములు 17:14, 15; 18:5).

పై వాస్తవాలను మనం ప్రమాణంగా ఎంచినట్టయితే, అకుల ప్రిస్కిల్ల యొక్క చర్యను మనం ఆలోచింపవలసియుంటుంది. లూకా అకుల పేరు తొలిగా పరిచయం చేశాడు. అది సహజమే, ఎందుకంటే అతడు పురుషుడు భర్తయునై ఉన్నందున (అపొస్తలుల కార్యములు 18:2). తరువాత, ప్రిస్కిల్ల మొదటిగా పేర్కొనబడింది (అపొస్తలుల కార్యములు 18:18), సంఘానికి తన భర్తకంటె ఆమెయే ఎక్కువగా ఎరుకైనదిగా యిది తెలుపవచ్చు. నేటి సంఘములో, తమ భర్తలకంటెను క్రైస్తవ స్త్రీలు తరచుగా స్థానిక సంఘాల్లో ముందంజ వేస్తున్నారు. ఉపదేశపు పరిస్థితుల్లో ప్రిస్కిల్ల పేరు తొలిగా ప్రస్తావించబడిందనే[1] వాస్తవం (అపొస్తలుల కార్యములు 18:26) అపొల్లోకు ఉపదేశించడంలో చురుకుగా పనిలో నిమగ్నమైయున్నట్టు కన్పిస్తుంది. చర్చను ఆమె డామినేట్ చేసిందని మనం తీర్మానించ కూడదు, కాని అందులో తాను ముఖ్యమైన పాత్రను వహించిందని నమ్మడానికి మనకు హేతువుంది. కనీసం, ఆమె ఉపదేశంలో చేరికయైయుందని మనకు తెలుసు, ఎందుకంటె అపొస్తలుల కార్యములు 18:26 యిలా అంటుంది, “ప్రిస్కిల్ల అకులయు విని, అతని చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగ అతనికి విశదపరచిరి.” “చేర్చుకొని,” “విశదపరచి” అనే మాటలు గ్రీకులో ఈ సందర్భంలో బహువచనంలో ఉన్నాయి; అంటే యిద్దరు కలిసి చేసినట్టుంది.

ప్రిస్కిల్ల వాక్యాన్ని బహిరంగంగా ప్రకటించలేదు, పురుషుల మీద చెలాయించలేదు, సరిగదా ఈ పరిస్థితుల్లో నాయకురాలు కాలేదు, చర్చను తన అదుపులోనికి తీసికోలేదు. ఆంతరంగిక విషయంలో అపొల్లోకు దేవుని వాక్యాన్ని విశదపరచుటలో ప్రిస్కిల్ల తన వంతు తాను చేసిందని లూకా తెలుపగోరియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 18:26). అపొల్లోకు లేఖనాలను విశదపరచడంలో ప్రిస్కిల్ల నడిచింది అని ఎవరైనా చూపగోరితే, బహిరంగ ఆరాధనలో స్త్రీలు నాయకత్వం చేయడానికి అనుమతించబడతారని యిది చెప్పడం లేదు. ఈ సందర్భం ఆంతరంగిక విషయాన్ని వర్ణిస్తుంది.

## స్త్రీలు, యితరులకు సహాయం చేయుట

ప్రభువైన యేసు యొక్క వ్యక్తిగత పరిచర్యలో, ఆయనకు ఆయన అపొస్తలులకు స్త్రీలు సహాయపడినట్టు క్రొత్త నిబంధన రికార్డు పేర్కొంటుంది (లూకా 8:1–3; మార్కు 15:40, 41). ఉపదేశించడానికి ప్రభువు స్త్రీలను పంపడమో లేక తనతో గాని తన అపొస్తలులతో గాని ఉపదేశించడానికి ఆయన వారికి అనుమతి యియ్యకపోయినా, స్త్రీలపట్ల ద్వేష భావాన్ని చూపినట్టు ఎవరును ప్రభువును నిందించలేదు. మరోవైపు ప్రభువైన యేసు కొరకు అనేక మంది స్త్రీలు పౌలుతో పనిచేసినా, స్త్రీ ద్వేషిగాను లేక

స్త్రీల వ్యతిరేకిగాను అనేకులు పౌలుపై దాడి చేశారు.

పౌలుతో ప్రయాణం చేసిన జత పనివారుగా లూకా చాలమందిని ప్రస్తావించాడు. వారిలో బర్నబా, మార్కులతో పాటు (అపొస్తలుల కార్యములు 13:2–5), సీల (అపొస్తలుల కార్యములు 15:40), తిమోతి (అపొస్తలుల కార్యములు 16:1–3), అకుల (అపొస్తలుల కార్యములు 18:18), ఎరస్తు (అపొస్తలుల కార్యములు 19:22), సోపత్రు, అరిస్తర్కు, సెకుందును, గాయి, తుకికు, త్రోఫీము (అపొస్తలుల కార్యములు 20:4) అనేవారున్నారు. ఈ పురుషుల జాబితాకు ఒకే ఒక మినహాయింపు ప్రిస్కిల్ల (అపొస్తలుల కార్యములు 18:18). లూకా మాత్రమే వ్రాసింది మనం ఆలోచిస్తే, పౌలు తనతో పురుషులను మాత్రమే విశేషించి రానిచ్చినట్టును, అతడు ప్రిస్కిల్లను రానిచ్చింది కేవలం ఆమె భర్త తనతో ఉన్నందుననే అని తెలుతుంది.

ఏదియెలాగున్నా, పౌలు రచనలను మనం దగ్గరగా పరిశీలించినట్టయితే, తన సువార్త ప్రయాణాలలో స్త్రీలు తనకు సహాయపడి, తనతో ప్రయాణం చేసినట్టు కన్పిస్తుంది. ఏ విషయాల్లో వారు తనకు సహాయపడ్డారు అనే విషయం కేవలం మనం ఊహించ వలసిందే. పౌలు యొక్క ఉపదేశాలకు వ్యతిరేకంగా వారు కార్యాల్లో జోక్యం పుచ్చుకొని యుండరని మనం తలంచాలి.

అకులతో ప్రిస్కిల్ల పౌలుకొరకు ప్రాణం యివ్వడానికైనా తెగించింది (రోమా 16:4). మరియ (రోమా 16:6), యూనీయ (రోమా 16:7; ఈమె స్త్రీయో కాదో అని కొందరు ప్రశ్నిస్తారు). త్రుఫైనాకు, త్రుఫోసాకు, పెర్సిసు (రోమా 16:12), యూలియా (రోమా 16:15), నేరియకు సహోదరి (రోమా 16:15), యింకను రోములో ఉన్నవారు పౌలుతో ప్రయాసపడినవారై ఉండవచ్చు. ప్రభువైన యేసును సేవించడంలో తనతో ప్రయాసపడిన యుఒదియ, సుంటుకే సహాయము చేయుడని పౌలు కోరాడు (ఫిలిప్పీయులకు 4:2, 3). నుంఫాకు తన యింటిని సంఘ కూడిక స్థలంగా యిచ్చింది (కొలొస్సయులకు 4:15).

కొందరు అంటున్నట్టు, పౌలు స్త్రీలను ద్వేషించువాడైయుంటే, వారి పట్ల తనకున్న హీనమైన స్వభావాన్ని ప్రక్కనుంచి, తాను ప్రభువును సేవించడంలో అతడు వారితో కలిసి పని చేశాడు. అతిగానున్న వాత్సల్యముతో అతడు వారికి వందన వచనాలను పంపాడు. ప్రభువుచే వారికొరకు అనుమతింపబడిన మార్గాల్లో స్త్రీలను మినహాయిస్తాడన డానికి పౌలు ఉదాహరణ కానేరడు.

ప్రభువు పట్ల పౌలుతో పని చేసిన స్త్రీలు ధైర్యవంతులును బలముగల స్త్రీలైయున్నారు. సువార్త వ్యాపకంలో వారు పౌలుతో కలిసి పని చేశారు. ఇది నిజమైనా, పురుషులపై వారు అధికారం చేశారనిగాని సంఘపు ఆరాధనల్లో నడిపించారనిగాని తీర్మానించకూడదు.

## ముగింపు

దైవ భక్తిగల స్త్రీలు క్రొత్త నిబంధన సంఘంలో అనేక విధానాల్లో ప్రధానంగా ఉన్నారు. తమ కుటుంబాల యొక్కయు యితరుల యొక్కయు అవసరతలను తీర్చునప్పుడు

స్త్రీలు నేడు దేవునికి విలువైన సేవకురాండ్రైయుంటారు. సరియైన సమయాల్లో సరియైన స్థలాల్లో వారు దేవుని వాక్యాన్ని ఉపదేశింపగలరు, కాని వారికి పురుషుల మీద అధికారం లేదు. నాయకత్వం గృహాల్లోను, భక్తి సంబంధమైన కార్యాల్లోను ఎల్లవేళల పురుషులకు మాత్రమే అప్పగింపబడింది. ఈ విధంగా దేవుడు స్త్రీ పాత్రలకును, పురుష పాత్రలకును మధ్యగల వ్యత్యాసాన్ని నిర్వహిస్తున్నాడు.

సూచన

[1]KJV, ఏదైతే మొదట అకులను ప్రస్తావించిందో, అది గ్రీకు పాఠాన్ని అనుసరించదు.

---

# ఫీబే పరిచారకురాలా?

కొన్ని పరిధుల్లో, ఫీబే పక్షంగా పౌలు పంపిన సమాచారం మీద చాల గడబిడ జరిగింది (రోమా 16:1, 2) – servant, minister, or deaconess అని పిలువబడింది. ఆది సంఘాల్లో స్త్రీలకు నడిపించే పాత్ర ఉందని చెప్పడానికి కొందరు ఈ రెఫరెన్సును ఉపయోగించారు. తక్కువగా చెప్పాలంటే, ఈ ప్రతిపాదన మీద కట్టబడిన కేసు అస్థిరమైనదైయుంది. ఆలాటి పదవి ఆది సంఘంలో ఉండినట్టయితే, "deaconess" అనే సంఘ పదవి ఒకటి మాత్రమే బైబిల్లో రికార్డు చేయబడిన యోగ్యతలు లేనిదైయుంది. ఫీబే ఆ స్థానంలో పని చేసియుండినట్టయితే, పురుషులపై ఆమెకు అధికారమున్నట్టు అది రుజువు చేస్తుందా?

ఏ విధాలుగా ఫీబే సంఘంలో సేవ చేసిందో రోమా 16 చెప్పలేదు. దొర్కావలె ఆమె బట్టలు కుట్టిందా? లేక ఆమె స్థానిక సంఘానికి ప్రీచ్ చేసిందా? నుంఫాకువలె ఆమె తన యింటిని సంఘ కూడికకు యిచ్చిందా? ప్రిస్కిల్లవలె ఆమె తన భర్తతో కలిసి ప్రయాసపడిందా లేక ఆమె సాంగ్ లీడర్‌గా ఉందా? ఆమె స్త్రీల క్లాసు ఉపదేశించిందా? లేక పురుషులకు ఉపదేశించియుంటుందా? స్థానిక సంఘంలో అవసరతలో ఉన్నవారికి భోజనం ఏమైనా సిద్ధం చేసిందా, లేక పేదలకియ్యబడిన ధర్మ సహాయాన్ని పంపిణీ చేయడంలో, యెరూషలేములోని ఏడుగురు పురుషులు జరిగించినట్టు పై విచారణ చేసిందా? పురుషులపై అధికారము చేయబడే మరే విధంగానైనా సేవ చేసిందా? ఆమె సేవ యొక్క పరిమాణాన్ని అర్థం చేసికొనడానికి గాను బైబిలులోని యితర ప్రతిపాదనలు మనకు అవసరమైయుంటాయి.

రోమా 16:1లో ఫీబేకు సంబంధించి ఉపయోగింపబడిన పద ఉద్దేశం, *diakonon*[1] మేనేజరువంటి పర్యవేక్షణగాని, లేక కాయుటగాని కాదు, ఎందుకంటే ఈ బాధ్యత సంఘంలోని పెద్దలకు యివ్వబడింది (అపొస్తలుల కార్యములు 20:28; 1 పేతురు

5:1, 2); లేదా సంఘం కొరకైన నిర్ణయం చేయబడే భావన కూడ యిందులో చేర్చబడలేదు. కాపరులు – దేవుడు నియమించిన అధ్యక్షులు (పెద్దలు, బిషప్పులు, కాపరులు) – సంఘమును మందను నడిపించువారైయున్నారు. కాపరులుగా పని చేయునప్పుడు, వారు మందకొరకైన నిర్ణయాలు చేసి వారి క్షేమంకొరకైన ఏర్పాట్లు చేయాలి. కాపరులు గొఱ్ఱెలకొరకైన నిర్ణయాలను చేసి వాటిని నడిపిస్తారు గాని అందుకు విరుద్ధంగా కాదు. ప్రధాన కాపరి యొక్క చిత్తానికి అనుగుణ్యంగా (1 పేతురు 5:4) దిశను ఎన్నుకుని వారు మందకు ముందు మాదురులుగా నడవాలి. ఈ బాధ్యత పురుషులకు మాత్రమే యివ్వబడింది, ఎందుకంటె ప్రతి పెద్దయు ఏకపత్నీ పురుషుడైయుండాలి (1 తిమోతి 3:2).

*Diakonos* అనేది క్రొత్త నిబంధనలో సాంకేతికమైన భావంతోను ఉపయోగింప బడింది. “పెద్దలు,” “అపొస్తలులు” అనే పదాలు వాడబడినట్టే. క్రొత్త నిబంధనలో ముమ్మారు మాత్రమే ప్రత్యేకమైన పదవిగా “deacon” పరిచారకుడు అనే పదం ఉపయోగింపబడింది (ఫిలిప్పీయులకు 1:1; 1 తిమోతి 3:8, 12). అంత ఎక్కువగా చెప్పాలంటే, యిది ఈ విధంగా నాలుగుసార్లు వినియోగింపబడింది; రోమా 16:1లో పదవి అనేది ఉద్దేశింపబడియుంటే. లేకుంటే, సాధారణమైన విధానంలో ఈ పదం 27 సార్లు ఉపయోగించినట్టు లెక్కకు వస్తుంది. “సేవ” “service” అనే భావంతో. *Diakoneo* అనే క్రియా వాచకానికి సేవ చేయుటకు లేక minister అనే భావంతో 36 సార్లు వస్తుంది, వాటిలో రెండుసార్లు “పరిచారకుడు” అనే పదవికి సంబంధించింది. *diakonos*గా ఫీబే రెఫరెన్సు deaconess అనే పదవిగా రుజువు చేయదు. పౌలుకు కూడా అదే పదం సూచింపబడింది (ఎఫెసీయులకు 3:7; కొలొస్సయులకు 1:23, 25), తుకికుకు (ఎఫెసీయులకు 6:21; కొలొస్సయులకు 4:7) ఎఫఫ్రాకు (కొలొస్సయులకు 1:7), మరియు తిమోతికి (1 థెస్సలొనీకయులకు 3:2; 1 తిమోతి 4:6). ఈ పదమే వీరందరికి ఉపయోగింపబడినా వీరు పరిచారకులని ఎలా నిరూపింపబడరో ఆలాగే ఫీబే విషయం కూడా.

*Diakonos* పరిచారకులు అనేది పెద్దల పదవితోపాటు ప్రస్తావించబడినందున (ఫిలిప్పీయులకు 1:1; 1 తిమోతి 3:1, 8), వీరి బాధ్యతలు పెద్దల బాధ్యతలు ఒక్కటే కావు. ఆలాగుననే, ఆ పదానికి అర్థం “మరొకని అధికారం క్రింద వ్యక్తిగతమైన సేవ” గనుక, పెద్దలచే వారికి నియమింపబడిన పనిని అది బయలుపరచుతుంది. ఈ స్థానంలో పని చేయడానికి చూపబడిన యోగ్యతలు (1 తిమోతి 3:8–13), వారు గౌరవముగల, సమర్పణతో కూడిన, సామర్థ్యంగల పురుషులైయున్నట్టు గుప్తం చేయబడింది.

భోజనాల పంపిణీ కొరకు ఏర్పరచుకున్న ఏడుగురు మనుష్యులు (అపొస్తలుల కార్యములు 6:1–6), పరిచారకుల “పదవిని” కలిగియున్నవారు కాకపోవచ్చు, *diakonia* పదం, స్త్రీ లింగ పదం, వారి పనిని వర్ణించడానికి ఉపయోగింపబడింది అదే మూల పదంనుండి వచ్చింది. పరిచారకుడు అనే పదవి ఉద్దేశింపబడినట్టయితే, దానికి పుంలింగ పదం *diakonos* అనే పదం ఉపయోగింపబడియుండేదే. ఆ పదవి ఉద్దేశింపబడిన యితర సందర్భాలన్నిటిలో యిదే నిజం.

పరిచారకుడు అనే పదవికి *diakonos* అనే పదం ఉపయోగింపబడినప్పుడు,

మరొకని అధికారము క్రింద పని చేసేవాడని అర్థమిస్తుంది. ఈ హేతువును బట్టి, పరిచారకుడు అనే పదవిని ఆ సందర్భం డిమాండ్ చేయకుంటే, దాని ప్రయోగం సాధారణమైన భావంతో ఉపయోగించినట్టు తలంచాలి.

రోమా 16:1లో ఫీబేకు సంబంధించి *diakonon* అనే పదం కనబడడంతో ఉన్న సమస్య యిదే. సందర్భంనుండి యిది సాంకేతిక విధానంలో ఉపయోగించబడిందో, సాధారణంగానే ఉపయోగించబడిందో తీర్మానించలేం. ఈ లేఖన భాగంలోని దాని ప్రయోగం ఒక ఊహలాంటిదే మరో ఊహ కూడా అయ్యుండవచ్చు. *Prostatis* (రోమా 16:2) "succorer" (KJV) లేక "helper" (NASB) "సహాయకురాలు" అని తర్జుమా చేయబడిన పదం పై విచారణ చేసే పాత్రలో సేవ చేసినట్లు గుప్తమైయ్యిందని కొందరు తలంచుతారు. క్రొత్త నిబంధనలో *prostatis* అనే పదం యిక్కడ మాత్రమే కన్పిస్తున్నందున, ఈ పదం యొక్క భావాన్ని తీర్మానించడానికి క్రొత్త నిబంధనలో ఆ పదం యొక్క మరో సందర్భం లేదు. మతేతర ప్రయోగం తీర్మానించబడ వీలుండదు. ఎందుకంటే అక్కడ అది "ruling" (ఏలుబడి చేయు) "governing" (పరిపాలించు) అనే భావంతో వాడబడింది. అయితే బహు తరచుగా అది "పోషకత్వము," "సేవ" అనేవాటి సందర్భంలో వాడబడింది. ఇందువలననే కాబోలు *prostatis* అనే సార్వత్రికంగా "ruler" లేక "manager" అని గాక, ("helper") "సహాయకుడు" లేక దానికి సమానమైన పదం తర్జుమా చేయబడింది.

ఫీబే *prostatis* "ఆమె అనేకులకును నాకును సహాయకురాలైయుండెను" అని పౌలు చెప్పింది అందుకే అయ్యుంటుంది (రోమా 16:2). *Prostatis* అంటే "ఏలిక," "పాలకురాలైయుంటే," అప్పుడు పౌలు మీద కూడ ఏలికయైయుండాలి. ఇలాటి ఊహ కొద్దిమంది చేయవచ్చు. "Patroness helper" అనే భావం ఈ పదం తరుచుగా కలిగి ఉంటున్నందువలన, పౌలుతోను, యితరులతోను ఆమెకున్న సంబంధం శ్రేష్ఠంగానే ఉన్నట్టుంది. ఫీబే సంఘంలో ఒక పదవిని కలిగియుందని రుజువు చేయడానికి చాలినంత అధికారం లేదు. సిద్ధాంత సంబంధమైన విషయాన్ని రుజువు చేయడానికి చాలినంత సందర్భం లేకుండ ఒక లేఖన భాగాన్ని ఉపయోగించి కేసును నిర్ధారించ కూడదు.

బైబిలు యొక్క విశాలమైన సందర్భం ఫీబే యొక్క పాత్రను తీర్మానించడానికి సహాయపడుతుందా? 1 తిమోతి 3:11ను ఉపయోగించి ఆది సంఘంలో పరిచారకురాండ్రు అనే పదవి ఉన్నట్టు కొందరు రుజువు చేయ ప్రయత్నిస్తారు. పరిచర్య చేయు స్త్రీల పదవి ఉండినందున, ఫీబే ఆ పదవిని అలంకరించియుండవచ్చునని వారంటారు. పరిచర్య చేయు స్త్రీలు (పరిచారకురాండ్రు) ఆది సంఘంలో ఉన్నారనే రుజువు ఆమె పరిచారకురాలు అనే అవకాశానికి ద్వారం తెరిచి ఉంచేదే, కాని ఆమె పరిచర్య చేయు స్త్రీ అని నిశ్చయంగా రుజువు చేయనేరదు. 1 తిమోతి 3:11 మీద చాలినన్ని ప్రశ్నలు లేస్తాయి. ఆ లేఖన భాగంనుండి వివాదాస్పదం కాని ఏ తీర్మానాలు చేయబడవు. "భార్యలు" లేక "స్త్రీలు" అని తర్జుమా చేయబడిన పదం gune పరిచారకుల మరియు/లేక పెద్దల యొక్క భార్యలను సూచించవచ్చు లేక పరిచారకురాండ్రకు సూచించవచ్చు. స్త్రీలు పరిచారకురాండ్రనే అధికార స్థాయి క్రొత్త నిబంధనలో వేరెక్కడ

ప్రస్తావించబడలేదన్న వాస్తవం ఆది సంఘంలో పరిచారకురాండ్ర ఉనికిని గూర్చిగాని, ఫీబే పరిచారకురాలనే విషయంలోగాని మౌఢ్యం లేకుండ చూచుకొనడానికి జాగ్రత్తపడదాం.

పరిచర్య చేయు స్త్రీలు (పరిచారకురాలు) అనే పదవి ఉన్నట్టు మనం స్థాపించగలిగినా, ఆది సంఘంలో స్త్రీలు పై విచారణ కర్తలుగా ఉన్నట్టు అది రుజువు చేయనేరదు. తక్కిన విషయాలన్నీ స్త్రీలు చేసినట్టు కొందరు ఊహించిన రీతిగా స్త్రీలు చేశారని ఈలాటి ఆధారం స్థిరపరచనేరదు సరిగదా, నేడు కొందరు ప్రజలు అనుమతిస్తున్నట్టు స్త్రీల పాత్రగా ఆచరణలో ఉన్న కొన్ని పనులకు అది ఎత్తిపట్టుకోదు. లభ్యమయ్యే క్రొత్త నిబంధన సందేశమంతా పరిచారకుడు అనే పదవిని సూచిస్తుంది. ఆ పదం యొక్క అర్థం ప్రకారం, పెద్దలచే నియమింపబడిన బాధ్యతలను నిర్వహించడం అనేది చేర్చబడింది. రాజు యొక్క ఆజ్ఞలను జరిగించు సేవకులకు *Diakonos* అనే పదం ఉపయోగింపబడింది (మత్తయి 22:13). అంతేగాక యోహాను 2:5, 9లో యేసు యొక్క ఆదేశాలను అనుసరించండి అని మరియ చెప్పిన సేవకులకు అది వర్తింపబడింది. ప్రభువైన యేసు చిత్తానికి లోబడిన ప్రజలకు *diakonos* అనే పదం వర్తింపజేయబడింది (యోహాను 12:26) దేవుని చిత్తానికి ఏజెంట్సుగా ఉన్న ప్రభుత్వ అధికారులకు వర్తింపజేయబడింది (రోమా 13:4). క్రొత్త నిబంధన ఉపదేశకులుగా ప్రభువైన యేసు చిత్తాన్ని నెరవేర్చే అపొస్తలులను సూచించడానికి అది ఉపయోగింపబడింది (2 కొరింథీయులకు 3:6, 6:4), సాతాను సహచరులుగా అబద్ధ బోధకులకు అది వాడబడింది (2 కొరింథీయులకు 11:15), క్రీస్తు బోధించ నాజ్ఞాపించిన సందేశాన్ని ఉపదేశించే పౌలుకు అది ఉపయోగింపబడింది (1 కొరింథీయులకు 3:5; 11:23; ఎఫెసీయులకు 3:7; కొలొస్సయులకు 1:23, 25).

అధికారంలో ఉన్నవారి ఆజ్ఞలను పాటించువాడు *diakonos*. అతడు అధికారంలో లేడు, లేక నిర్ణయం తీసికొనే స్థాయిలోనూ లేడు. ఫీబే పరిచారకురాలైయుంటే, కెంక్రేయలోని స్థానిక సంఘంలో ఆమెకు ఏ విధమైన అధికార స్థానం లేదు. ఆమె "పరిచారకురాలు" అయినా కాకపోయినా, ఆమె సమర్పణతో కూడిన క్రైస్తవ స్త్రీ, యితరుల క్రింద సేవ చేస్తూ, వారి నిర్ణయాలను లేక తీర్మానాలను చేపట్టేది.

సూచన

[1]The Greek word *diakonos,* translated "servant" and "deaconess" as used here (Romans 16:1), comes from the verb root *diakoneo.* "This word for service, as distinct from *douleuo* (to serve as a slave), *therapeauo* (to serve willingly), *latreuo* (to serve for wages), and *leitourgeo* (to do public service), carries the basic nuance of personal service." H. W. Beyer, *"diakonos,"* in *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel and Gerhard Fredrich, trans. and abr. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 152.

# బైబిల్లో పేరుగాంచిన స్త్రీలు

అనేక మంది ఘనులు, ప్రముఖులు, జ్ఞానులైన స్త్రీలు బైబిల్లో ప్రస్తావించబడ్డారు. అబీగయీలు యొక్క జ్ఞానము, సద్గుణము అనేవి తన భర్తయైన నాబాలు యొక్క తుచ్ఛమైన నీచమైన గుణాలకు భిన్నంగా ఉన్నట్టు మనం చదువుతాం (1 సమూయేలు 25:2-42). ఇలాగంటూ దావీదు ఆమెను పొగిడాడు, "– నాకు ఎదురుపడుటకై నిన్ను పంపిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగును గాక. నేను పగతీర్చు కొనకుండను ఈ దినమున ప్రాణము తీయకుండను నన్ను ఆపినందుకై నీవు ఆశీర్వాదము నొందుదువు గాక. నీవు చూపిన బుద్ధి విషయమై నీకు ఆశీర్వాదము కలుగును గాక" (32, 33 వచనాలు). తామారు యొక్క నిష్కపటమైన పవిత్రతయు ఆమె అన్నయైన అమ్నోను యొక్క స్వార్థపరమైన కామాతురతను కూడ లేఖనాలు చిత్రించాయి (2 సమూయేలు 13:1-19). ఉత్తమములును వివేకముగల స్త్రీలకును, బుద్ధిహీనులును భక్తిహీనులైన పురుషులకును మధ్యగల తారతమ్యం శ్రేష్ఠంగా యింకా ఎలా తెలియబడుతుంది?

అబ్షాలోము పట్ల రాజైన దావీదుకు విన్నవించుకోవలసిన అవసరత ఏర్పడినప్పుడు, యోవాబు ఒక పురుషుని ఎన్నిక చేసికోలేదు గాని తెకోవానుండి ఒక జ్ఞానవంతురాలైన స్త్రీని ఎన్నిక చేసికొన్నాడు (2 సమూయేలు 14:1-20). ఆలాగే, సొలొమోను పక్షంగా మాట్లాడడానికి నాతాను బత్షెబను పంపుతాడు (1 రాజులు 1:11-31).

బైబిల్లోని స్త్రీల ప్రాబల్యము మంచి, చెడు రెండు ఫలితాలనిచ్చాయి. యోవాషును దాచడంలో యెహోషెబ తన ధైర్యాన్ని కనుపరచింది. దుష్టురాలైన అతల్యా సింహాసనంపై కూర్చుండి ఏలడానికి వీలైన రాజవంశీయులనందరిని హతము చేయ జూచినప్పుడు యిది జరిగింది. యూదాలో ఏలే రాజుగా అతడు అభిషేకింపబడేవరకు అతనిని అతని దాదిని పడకగదిలో ఆమె దాచింది (2 రాజులు 11:1-3). హామానుచే ఇశ్రాయేలీయులను లయపరచే పన్నాగంనుండి విడిపించడానికి సౌందర్యమును బలమును గల ఎస్తేరు రాణి అనే స్త్రీని దేవుడు ఉపయోగించుకున్నాడు (ఎస్తేరు 4-8).

సమ్సోను యొక్క పతనం ఒక స్త్రీ చేతనే జరిగింది (న్యాయధిపతులు 14-16). సొలొమోను కూడ స్త్రీలచేతనే ప్రతికూలంగా బాధించబడ్డాడు (1 రాజులు 11:1-4). బత్షెబ యొక్క అందమైన దేహంచేత దావీదు శోధింపబడ్డాడు, కామించాడు, వ్యభిచరించాడు, హత్య చేశాడు (2 సమూయేలు 11:2-27). యెజెబెలు అహాబు నాశనానికి దోహదమయ్యింది (1 రాజులు 21:1-26).

దావీదు యెరూషలేమునకు పంపిన గూఢాచారుల ప్రాణాలను పేరు తెలియని స్త్రీ కాపాడింది (2 సమూయేలు 17:17-21). ఇశ్రాయేలీయుల పట్టణములలో ఒకానొక దానిని యోవాబు నాశనం చేయకుండ ఆపడానికి జ్ఞానముగల ఒక స్త్రీ షెబ తలను జనులు తుంచి యోవాబు ఎదుట పడవేయునట్టు చేసింది (2 సమూయేలు 20:16-

22). ఈ విధంగా దావీదుకు విరోధమైన తిరుగుబాటును ఆమె మాన్పించింది.

ఇతరులకు సేవ చేయడంవలన అనేకమంది స్త్రీలు దేవుని గొప్ప పనికత్తెలైయుండిరి. ఒక స్త్రీ ఏలీయాను పోషించింది (1 రాజులు 17:9–15). ముఖ్యమైన స్త్రీ ఒకతె ఎలీషాకు భోజనమును, నివాసమును, వసతియు కల్పించింది (2 రాజులు 4:8–10). తమకు కలిగియున్న వాటిలోనుండియే కొందరు స్త్రీలు ప్రభువైన యేసుయొక్కయు ఆయన అపొస్తలుల యొక్కయు అవసరతలకు ఉపచరించారు (లూకా 8:1–3; మత్తయి 27:55; మార్కు 15:41); వారిలో మార్త, మరియలున్నారు (లూకా 10:38–42; యోహాను 12:2). యాకోబు బావియొద్ద పేరు చెప్పబడని ఒక సమరయ స్త్రీ నిజ ఆరాధనను గూర్చిన గొప్ప పాఠాన్ని నేర్చుకొని, ప్రభువైన యేసుచే ఉపదేశింపబడడానికి తన పట్టణస్థులనందరిని తోడుకొని వచ్చింది (యోహాను 4:21–42). తన మరణానికి ముందుగా ఒక స్త్రీ ప్రభువునకు అత్తరు పూసింది (మత్తయి 26: 7–13). క్రీస్తు సిలువ వేయబడుచుండగా (యోహాను 19:25; లూకా 23:49), పురుషులైన ఆయన శిష్యులు ఆయనను విడిచిపోగా – తన తల్లితో కూడ పలువురు స్త్రీలు ధైర్యముగా ఆయన చెంత నిలిచారు. కత్తులు గుదియలతో మూక యేసును పట్టుకొనవచ్చినప్పుడు, ఆయన ఏర్పరచుకొన్న అపొస్తలులు సహితము పారిపోయారు (మత్తయి 26:56).

సామెతలు 31:10–34 లో సద్గుణంగల ఘనత వహించిన సమర్పణతో కూడిన స్త్రీలు ప్రస్తావించబడ్డారు. ఆలాటి శీలముగల స్త్రీలు దేవునికి గొప్ప సేవకురాండ్రుగా నిలిచారు. ఆధిక్యతలో కాదు సేవలో వారు తమ ఘనతను కనుగొన్నారు. వారు తమ సేవ ద్వారా అనేకమంది ఏలికలు, రాజులు, అధిపతులు, యువ రాజులకంటెను ఎత్తుగా నిలిచారు. ఘనుల మధ్య వారు భావింపబడవలసియుంది (మత్తయి 20:25–28), బాప్తిస్మమిచ్చు యోహాను స్థాయికి లేపబడినవారై (మత్తయి 11:11), క్రీస్తువారి పోలికను కొంత మేరకు పొందినవారైయున్నారు (మత్తయి 20:28).

యేసు యొక్క ఉపదేశపు స్వభావాన్ని స్త్రీ పురుషులు యిరువురు గ్రహించినట్టయితే, సేవకుడైయుండడమే నిజంగా ఒక మెట్టు ఎత్తుగా ఉన్నట్టు గ్రహిస్తారు, ప్రభువుగానుండే దానికంటె తక్కువ కానేరదు. అందరి గురి ప్రయోజనకారులగు సేవకులవలె ఉండుటయై ఉండాలి. కొందరి దృష్టిలో బైబిల్లోని సద్భక్తిగల స్త్రీలు బైబిల్లో వర్ణింపబడిన ఏలికలు, నాయకులంత గొప్పవారిగా కన్పించకపోయినా, వారి సత్కార్యముల యొక్క ఫలితాల్లో వారి గొప్పతనం కాననగును. ఆలాటి అనేకమంది గొప్ప స్త్రీలను ప్రభువు మనకు ప్రసాదించును గాక.

యేసు ప్రభువుకు తల్లియైన మరియ గొప్ప స్త్రీకి ఉదాహరణయై ఉంది. వినయమైన సేవలో ఆమె తన్నుతాను సమర్పించుకొన్నది. క్రీస్తు లోకంలోనికి అవతరించడానికి ఆమె శరీరం ఒక సాధనమైయుంటుందని దూత తనకు ప్రకటన చేసినప్పుడు, నిగర్వియై ఆమె యిలా బదులిచ్చింది: "– 'ఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను' " (లూకా 1:38).

ఆయన బాల్య దినములలో తన తల్లియైన ఈ స్త్రీకి యేసు లోబడ్డారు: ఆయన మరియకును యోసేపునకును లోబడియున్నారు "అంతట ఆయన వారితో కూడ

బయలుదేరి నజరేతునకు వచ్చి వారికి లోబడియుండెను” (లూకా 2:51). ఆయన అంతర్ దృష్టి సామర్థ్యాలు లేక యితర లక్షణాలు వారికంటె తక్కువైనందున ఆయన వారికి లోబడియుండలేదు. తలిదండ్రులుగా వారి అధికార స్థానము ఆయనపైనున్నందున ఆయన వారికి లోబడ్డారు. లోబడియుండడం ఘనహీనత కానేరదు.

తన జీవితంలో రమారమి 18 సంవత్సరాల తరువాత తన తల్లి యొక్క అంగీకారంతో అధికారపు స్థాయికి ఆయన అడుగువేసి, నాయకత్వపు పాత్రను ఆయన చేపట్టారు. కానాలోని వివాహపు విందులో, వారికి ద్రాక్షారసం అయిపోయిన సంగతిని ఆమె యేసునకు తెలిపింది. “ ‘అమ్మా, నాతో నీకేమి (పని)? నా సమయమింకను రాలేదనెను’ ” (యోహాను 2:4; NKJV). ఆ సమస్యకు పరిష్కారము యేసు చేతిలో పెట్టి, “ ‘ఆయన మీతో చెప్పునది చేయుడని’ ” ఆమె పరిచారకులతో చెప్పింది (యోహాను 2:5). అప్పటినుండి, తన తల్లితో గల సంబంధంలో తన అధికారపు స్థాయిని యేసు నిలుపుకున్నారు.

మరియ దేవుని గొప్ప సేవకురాలని తలంచుతుండగా, తన శరీరం ద్వారా మన రక్షకుడు లోకానికి అవతరించారన్న వాస్తవాన్ని మనం విడిచిపెట్టకూడదు. ఆయన స్త్రీయందు పుట్టి (గలతీయులకు 4:4), ఆయన పురుష దేహాన్ని ధరించారు. దేవుడు పురుషుడు కాడు, కాని ఆయన పురుష దేహాన్ని కోరుకున్నాడు. యేసు దేహాన్ని భూ జనులకు తన్నుతాను బయలుపరచగోరుకున్నాడు (యోహాను 1:18) మరియు లోక పాపానికి బలిని ప్రసాదించడానికి ఆయన యిలా చేశాడు (హెబ్రీయులకు 10:5, 10).